క్లుప్తంగా

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్ రావు

ఝరాసంగం(జహీరాబాద్): విద్యార్థులు సేవా దృక్పథం కలిగి ఉండాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. శనివారం పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ శిబిరంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జగదీశ్వర్, ఆలయ కమిటీ చైర్మన్ ఎస్.వెంకటేశం, మెదపల్లి సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్, కళాశాల ప్రిన్సిపాల్ హరికుమార్, ప్రోగ్రాం అధికారి వెంకట్రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు నర్సింలు, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

నిత్యమాలధారణ ప్రారంభం

హత్నూర(సంగారెడ్డి): మండలంలోని బోర్పట్ల అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి శనివారం పూలమాల వేసి నిత్యమాలధారణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సంఘం నాయకులు మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుంచి 14వ తేదీ వరకు నిత్యమాలధరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అంబేడ్కర్, రాజ్యాంగం గొప్పదనం ప్రజలకు వివరించి, అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కసాల విఠల్, ఆ సంఘం అధ్యక్షుడు కొప్పు పవన్ కళ్యాణ్, కొప్పు రాజశేఖర్, పండు, సుధాకర్, విఘ్నేష్, ప్రసాద్, మధు, యాదగిరి, భాస్కర్, అంబేడ్కర్ సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు హాజరవ్వాలి

జోగిపేట(అందోల్): ఏప్రిల్ 14 న హైదరాబాదులో నిర్వహించే అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దళిత సంఘాల నాయకులు మొగులయ్య కోరారు. శనివారం అందోల్ ఎంపీడీఓ కార్యాలయంలో దళిత నాయకులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్లో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణకు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి దళితులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సేవా సమితి నియోజకవర్గ కన్వీనర్ దాకూరు గోపాల్, సర్పంచ్ లింగం, ఎంపీటీసీ మమతారాజు, జంగం మహేష్, మహిళా నాయకులు కమలమ్మ, రాంసాన్ పల్లి మొగులయ్య, విద్యార్థి నాయకుడు పండుగ భానుతేజ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరం ప్రారంభం

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శనివారం సీనియర్ సివిల్ జడ్జి సూర్యకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు వైద్య సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు.

ఎన్ఎస్ఎస్ శిబిరం




శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

జహీరాబాద్ టౌన్: ఎన్ఎస్ఎస్ శిబిరాలతో గ్రామ ప్రజల్లో చైతన్యం వస్తుందని అల్గోల్ సర్పంచ్ జ్యోతి అన్నారు. పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు గ్రామంలో మురికి కాలువలను పరిశుభ్రం చేసి, పిచ్చి మొక్కలను తొలగించడంపై హర్షం వ్యక్తం చేశారు. పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి రామచంద్రం, అధ్యాపకులు దత్తు, నందుగౌడ్ పాల్గొన్నారు.

రేపు జాబ్ మేళా

సంగారెడ్డి టౌన్: జిల్లాలో నిరుద్యోగులకు ఈ నెల 3న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి అధికారి వందన తెలిపారు. 102 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ఐటీఐ, ఫిట్టర్‌లో రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత, ధ్రువీకరణ పత్రాలతో జిల్లా ఉపాధి కార్యాలయంలో హాజరు కావాలన్నారు.

విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ



ప్యాడ్లు అందిస్తున్న దృశ్యం

ఝరాసంగం(జహీరాబాద్): మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు బొప్పన్ పల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వినయ నాగేశ్వర్ పాటిల్, పరీక్ష ప్యాడ్లు పంపిణీ, పెన్నులు చేశారు. సర్పంచ్ జగదీశ్వర్, ఎంపీటీసీ రజిని ప్రియ, హెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ కొట్టు.. చాయ్ పట్టు

- స్కూటీపై వెళ్లి టీ అందజేత
- ఎనిమిదేళ్లుగా ఉపాధి



దౌల్తాబాద్‌లో చాయ్ అందిస్తున్న పెంటయ్య

హత్నూర(సంగారెడ్డి): వేడివేడి చాయ్ తాగాలంటే హోటల్, టీకొట్టు వద్దకు వెళ్లాలి. కానీ ఒక్క ఫోన్ కొడితే ఉన్న చోటుకు వచ్చి చాయ్ అందిస్తున్నాడు దౌల్తాబాద్‌కు చెందిన పెంటయ్య. టీకొట్టు వరకు వెళ్లలేనివారి కోసం తనే స్కూటీపై వెళ్లి టీ అందిస్తూ ఉపాధి పొందుతున్నాడు. ఎనిమిదేళ్లుగా ఇలా పలు చోట్ల తిరుగుతూ చాయ్ అమ్మి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వివరాల్లోకి వెళితే..

మండలంలో ప్రధాన వ్యాపార కేంద్రం దౌల్తాబాద్‌కు అరిగే పెంటయ్యది నిరుపేద కుటుంబం. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. భార్య ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్నాడు. గ్రామంలో ఉన్న టీ కొట్టుతో వచ్చే సంపాదనతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. మూడేళ్ల క్రితం కరోనా లాక్‌డౌన్‌తో టీకొట్టు వద్దకు వచ్చి టీతాగే వారి సంఖ్య ఒక్కసారిగా తగ్గింది. దీంతో లాక్‌డౌన్ సడలింపుల సమయంలో తనే స్కూటీపై కర్మాగారాలు, రైస్‌మిల్లుల వద్దకు వెళ్లి టీ అందిస్తున్నాడు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఊరూరా తిరుగుతూ చాయ్ అమ్ముతాడు. ఇలా ప్రతీరోజు గ్రామస్తులు, వ్యాపారస్తుల వద్దకు వెళ్లి టీ అందిస్తూ పెంటయ్య వారందరికీ సుపరిచితుడయ్యాడు. దౌల్తాబాద్‌తో పాటు చుట్టూ పరిసరాల్లో వ్యాపార కేంద్రాలు, పరిశ్రమల్లో రోజుకు 30 నుంచి 40 కిలో మీటర్లు స్కూటీపై తిరుగుతున్నాడు. సుమారు 250ల చాయ్ అమ్ముకుంటూ ఉపాధి పొందుతున్నట్లు పెంటయ్య తెలిపాడు. ఒక్క చాయ్ రూ.8లు మాత్రమే తీసుకుంటున్నాడు. ఖర్చులు పోను రోజుకు రూ.700 వరకు సంపాదిస్తున్నట్లు చెబుతున్నాడు. 8985707645 నంబర్‌కు ఫోన్ చేస్తే వెళ్లి టీ అందిస్తానంటున్నాడు పెంటయ్య. వచ్చిన ఆదాయంతో కూతురును ఇంటర్, కొడుకును 9వ తరగతి ప్రైవేట్‌లో చదివిస్తూ అందిరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు.

సొంతంగా ఉపాధి..



ఎనిమిదేళ్లుగా ఏళ్లుగా చాయ్ అమ్ముతూ ఉపాధి పొందుతున్నా. వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నా. రోజు సుమారు 40కిలో మీటర్లు తిరుగుతూ ఎవరి మీద ఆధారపడకుండా సొంతంగా వ్యాపారం చేసుకుంటున్న. - పెంటయ్య

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

మండల సమావేశంలో ఎంపీపీ గిరిధర్ రెడ్డి



మాట్లాడుతున్న ఎంపీపీ గిరిధర్ రెడ్డి

జహీరాబాద్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ అధ్యక్షుడు ఎస్.గిరిధర్ రెడ్డి అన్నారు. శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. అభివృద్ధి పనుల్లో అన్ని గ్రామాలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని, వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శేకాపూర్ ఎంపీటీసి నరసింహులు మాట్లాడుతూ పోడు భూముల పేరుతో అధికారులు రైతులను ఇబ్బందులు పెడుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. లింకు రోడ్లను నిర్మించాలని సర్పంచులు నరసింహారెడ్డి, మాణిక్ రెడ్డిలు కోరారు. చేసిన పనులకు బిల్లులు రావడం లేదని జగన్మోహన్, జ్యోతి ప్రస్తావించారు. రోడ్లపై గోతులు పడినా పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. శేకాపూర్, మల్చల్మ గ్రామాల్లో నీటి సమస్య తీర్చాలని సభ్యులు కోరారు. సమావేశంలో ఎంపీడీఓ సుమతి, తహసీల్దారు స్వామి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు వి.రాములు, ఎంపీఓ మహేష్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇఫ్తార్‌కు తరలిరావాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: రంజాన్ మాసం సందర్భంగా ఈ నెల 12న సాయంత్ర పటాన్‌చెరు జీఎంఆర్ కన్వెన్షన్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ముస్లింలు ఇఫ్తార్‌కు హాజరు కావాలని కోరారు. సీఎం కేసీఆర్ నిరుపేద ముస్లింల కోసం రంజాన్ తోఫాలను అందిస్తున్నారని, త్వరలో వీటిని వీటిని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి



విద్యాసామగ్రి అందిస్తున్న రోషన్‌రెడ్డి

నారాయణఖేడ్: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలతో లక్ష్యాన్ని సాధించాలని ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తనయుడు, ఎంబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ రోషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఖేడ్ జెడ్పీహెచ్ఎస్‌లో 150 మంది విద్యార్థులకు ఫౌండేషన్ తరపున పరీక్షల ప్యాడ్లను అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీబాయి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్‌బుజ్జి, కౌన్సిలర్లు అభిషేక్ షెట్కార్, పుటాల కవిత, నాయకులు నగేష్, అంజాగౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో..

ఖేడ్ మండలం ర్యాకల్ జెడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు శనివారం 'జనం కోసం మనం' స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు హరికృష్ణ శశికళ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు వీటిని అందించినట్లు తెలిపారు. హెచ్ఎం చంద్రశేఖర్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులు హన్మాండ్లు, నర్సింహులు, దత్తు, లక్ష్మణ్, పాండు, భూమయ్య పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల నిరసన

కంది(సంగారెడ్డి): దసరా సినిమాలో అంగన్‌వాడీ ఉద్యోగులను కోడిగుడ్లు దొంగతనం చేసే వారిగా చిత్రీకరించడంపై అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనికి నిరసనగా కందిలో శనివారం నిరసన తెలిపారు. అనంతరం యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సాయిలు మాట్లాడుతూ సినిమాలో హీరోయిన్‌ను అంగన్‌వాడీ టీచర్‌గా చూపించి, కోడిగుడ్లు దొంగతనం చేసినట్లు చిత్రీకరించడం సరికాదన్నారు. ఏళ్లుగా తక్కువే వేతనాలకు పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న అంగన్‌వాడీలను ఇలా చూపడంపై మండిపడ్డారు. అంగన్‌వాడీలను కించపరిచేలా ఉన్న సన్నివేశాలను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జమున, శోభారాణి, సునీత, అనిత, కృష్ణవేణి, కవిత, రజియా తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ నాయకుల సంబురాలు

కొండాపూర్(సంగారెడ్డి): మండలంలోని మల్లెపల్లి గ్రామ శివారులో క్రౌన్ బీర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో సీఐటీయూ యూనియన్ పదేళ్ల వార్షికోత్సవం సందర్భంగా శనివారం సీఐటీయూ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ పతాకం ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి సీఐటీయూ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాగా రెడ్డి, యూనియన్ ఆఫీస్ బేరర్స్ కమిటీ మెంబర్స్ రమేష్ జనరల్ సెక్రెటరీ, చంద్రయ్య ట్రెజరర్ రమేష్ కమిటీ మెంబర్స్, ఎర్రోళ్ళ రవి, శివయ్య, లక్ష్మణ్, శ్రీధర్, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

మునిపల్లి(అందోల్): అందోల్ మండలం మాసన్‌పల్లి గ్రామంలో నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి పీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతరి సాయికుమార్ రూ.25వేలు విరాళం అందించారు. శనివారం ఆలయ నిర్మాణ దాతలు, అందోల్ మాజీ జెడ్పీటీసీ నారాయణ, ఆలయ కమిటీ సభ్యులకు లకు చెక్కును అందించారు. కార్యక్రమంలో తాటిపల్లి పెద్దగొల్ల మల్లేశం పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **మహిళల అభివృద్ధికి కృషి**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): మహిళల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కార్పొరేటర్ సింధు అన్నారు. శనివారం భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజీ కాలనీలో ఇందిరాగాంధీ మహిళా మండలి వార్షికోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఇందిరాగాంధీ మహిళా మండలి ఆధ్వర్యంలో చేస్తున్న సేవ కార్యక్రమాలను కొనియాడారు.

◆ **కుర్చీలు అందజేత**

జిన్నారం(పటాన్‌చెరు): ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి చొరవతో గుమ్మడిదల మండలం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్ అన్నారు. కానుకుంట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్సీ కమ్యూనిటీ భవనానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సొంత నిధులతో అందించిన 150 కుర్చీలను శనివారం జెడ్పీటీసీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హుస్సేన్, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

◆ **ఖేడ్‌లో తొమ్మిది చోట్ల పరీక్ష కేంద్రాలు**

నారాయణఖేడ్: సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు ఖేడ్‌లో తొమ్మిది కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ విశ్వనాథ్ తెలిపారు. ఖేడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నియో ప్రగతి, జెడ్పీ హైస్కూల్, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, జూకల్‌లో సాంఘిక సంక్షేమ గురుకులం, టీటీడబ్ల్యూ ఆర్ఈఎస్ బాలుర గురుకులం, చాప్టా(కె) జెడ్పీ ఉన్నత పాఠశాల, నిజాంపేట్ జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో కలిపి 1,460 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు.

◆ **వేంకటాచల దివ్య క్షేత్రంలో పూజలు**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): భక్తుల గోవింద నామస్మరణ.. అన్నమయ్య సంకీర్తనల నడుమ వెంకటాపూర్ శివారు వేంకటా చల దివ్య క్షేత్రం మారుమోగింది. ఉదయం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల, సదాశివపేట పట్టణ ప్రజలు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిల్వేరి వెంకటేశం, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

◆ **రోడ్డు నిబంధనలు పాటించాలి**

నారాయణఖేడ్: సరైన పత్రాలు లేకుండా వాహనాలను నడిపిస్తే సీజ్ చేస్తామని ఖేడ్ ఎస్ఐ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. వాహనాలకు ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్సు, బీమా, టాక్స్, పర్మిట్, ఫిట్‌నెస్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. లేనిపక్షంలో జరిమానా విధించడంతో పాటు సీజ్ చేస్తామన్నారు. గడువు తీరిన వాహనాలను నడిపిస్తే చర్యలు తప్పవన్నారు. ఖేడ్ పట్టణంలో రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేస్తే జరిమానా తప్పదని అన్నారు.

◆ **చెక్కులు పంపిణీ**

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లి మండలంలోని ఇప్పెపల్లి గ్రామానికి చెందిన గొల్ల రాములుకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.29వేల చెక్కును శనివారం ఎమ్మెల్యే మాణిక్‌రావు పంపిణీ చేశారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో చెక్కును అందజేశారు. సర్పంచ్ బేగరి సురేష్, , తుంకుంట సర్పంచ్ రాజు, బంటు రామకృష్ణ, మిథున్ రాజ్, ఇబ్రాయిల్ బాబిలు పాల్గొన్నారు.

మునిపల్లి(అందోల్): మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను జెడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్ శనివారం అందజేశారు. ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు జగదీశ్వర్, రాజేందర్, విద్యాకమిటీ చైర్మన్ నర్సింలు, ఫైసల్ పటేల్, నాయకులు రాజు, మానయ్య, రాంచందర్, సుభాష్ పాల్గొన్నారు.

◆ **చలివేంద్రం ప్రారంభం**

నారాయణఖేడ్: ఖేడ్ రాజీవ్‌చౌక్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ వెంకట్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. మున్సిపాలిటీ వాసులు, ప్రయాణికులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీఎం మల్లేశయ్య, మార్కెటింగ్ సెల్ ఇన్‌చార్జ్ పాండు, ఆస్పత్రి మేనేజరు దశరథ్, మార్కెటింగ్ ఇన్‌చార్జ్ అనిల్, ఆర్టీసీ సిబ్బంది నెహ్రూ, ప్రేమ్‌సింగ్, శంకర్ పాల్గొన్నారు.

◆ **జాతర పోస్టర్ ఆవిష్కరణ**



న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని హద్నూర్ గ్రామ శివారు ఈస్టర్ గుట్ట వద్ద ఏప్రిల్ 14 నుంచి 16వ తేదీ వరకు మెథడిస్టు క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు రెవ.డీఎస్ జాన్‌వెస్లీ తెలిపారు. 23వ మెథడిస్టు క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతర సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్కెట్ పాస్టర్ ఆర్.రాజరావు, దేవదానం, సామ్యేల్, స్వామిదాస్, దేవదర్శనం, నర్సింహులు, దేవదాస్, సాల్‌మాన్ రాజ్, కిరణ్ పాల్గొన్నారు.

◆ **పరీక్ష కేంద్రాలకు ప్రత్యేక బస్సులు**

జహీరాబాద్ టౌన్: సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు జహీరాబాద్ డిపో మేనేజర్ రజని కృష్ణ తెలిపారు. జహీరాబాద్ డిపో నుంచి న్యాల్‌కల్, కోహీర్, ఝరాసంగం, కోహీర్, రాయికోడ్‌లో గల పరీక్ష కేంద్రాలకు బస్సులు నడుస్తాయని, పదో తరగతి విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

◆ **'పది' పరీక్ష ఏర్పాట్ల పరిశీలన**

కొండాపూర్(సంగారెడ్డి): మండలంలో కొండాపూర్, మల్కాపూర్, గిర్మాపూర్ గురుకుల పాఠశాలలో పది పరీక్ష కేంద్రాలను మండల విద్యాధికారి భీంసింగ్ శనివారం తనిఖీ చేశారు. సోమవారం నుంచి పది పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరిశీలన చేసినట్లు తెలిపారు.

◆ **రోడ్డుపై లారీ: ప్రయాణికుల ఇక్కట్లు**

వట్‌పల్లి(అందోల్): అల్లాదుర్గ్ చౌరస్తా నుంచి వట్‌పల్లి మీదుగా మెటల్‌కుంట వెళ్లే రోడ్డులో లారీ గుంతలో నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. మేడికుందా గ్రామ సమీపంలో ఇసుక లోడ్డుతో వెళ్తున్న లారీ గుంతలో ఇరుక్కుపోవడంతో వాహనదారులు ఇక్కట్లు పడ్డారు.



శోభాయాత్రలో మహిళలు, యువతుల కోలాటం

వైభవంగా సీతారాముల శోభాయాత్ర

- మిన్నంటిన జైశ్రీరామ్ నినాదాలు
- యువకుల నృత్యాలు, మహిళల కోలాటాలు

సదాశివపేట(సంగారెడ్డి): శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా సదాశివపేట పట్టణంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన సీతారాముల విగ్రహ శోభాయాత్ర వైభవంగా కొనసాగింది. మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, శ్రీరామ మందిరం భక్తబృందం సభ్యుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ మందిరం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర పట్టణ పురవీధుల గుండా అంగరంగ వైభవంగా కొనసాగింది. యువత నృత్యాలు, మహిళల కోలాటాల నడుమ సాగిన శోభాయాత్రలో పీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడిరాజు, భక్తులకు ప్రసాదం, నీళ్ల బాటిల్లు పంపిణీ చేశారు. మనబీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ ఇలియాజ్ షరీఫ్ వాటర్ గ్లూకోస్ ప్యాకెట్లు అందించారు. రాత్రి 9 గంటలకు ప్రారంభమైన శోభాయాత్ర శనివారం తెల్లవారుజాము వరకు కొనసాగింది. ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్ బందోబస్తు నిర్వహించారు. కౌన్సిలర్ పులిమామిడి రాజు, బీఆర్ఎస్ నాయకులు చింత సాయికుమార్, చీలమల్లన్న, కోడూరి రమేష్, మాజీ కౌన్సిలర్ సతాని శ్రీశైలం, కొత్తగొల్ల సోమశేఖర్, మహేశ్‌స్వామి, బిట్ల ప్రేమ్‌కుమార్, మురళీగౌడ్, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్, నాయకులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతతో పనిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ మహిపాల్‌రెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): అభివృద్ధి పనులపై సర్పంచ్‌లు, అధికారులు బాధ్యతతో పని చేయాలని సిర్గాపూర్ ఎంపీపీ జె.మహిపాల్‌రెడ్డి కోరారు. శనివారం సిర్గాపూర్ మండల పరిషత్తు సాధరణ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ పథకం, పారిశుద్ధ్యం తదితర అంశాలపై పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. వివిధ సమస్యలను సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఇటీవల మృతి చెందిన పెద్దముబారక్‌పూర్ సర్పంచ్ అసం దిగంబర్‌కు రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాఘవరెడ్డి, ఎంపీడీఓ సుజాత, తహసీల్దార్ రత్నం, వైస్ ఎంపీపీ ప్రయగబాయి, కోఆప్షన్ సభ్యులు బషీర్, ఎంపీటీసీలు పీరప్ప, శాంతిబాయి, సర్పంచ్‌లు రవీందర్ పాటిల్, బసిరెడ్డి, ఎంఈఓ శంకర్, ఏఓ శశాంక్, డాక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కబ్జా చేసినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా

కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



మాట్లాడుతున్న కార్పొరేటర్ కుమార్ యాదవ్

పటాన్‌చెరు టౌన్: రామాలయం ఆలయ భూములను అమ్మేంత శక్తి తనకు లేదని, గజం స్థలం అయినా కబ్జా చేసినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధు, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, నాగేష్ యాదవ్‌తో కలిసి ఆయన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. ఏటా పటాన్‌చెరు రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సారి కూడా శ్రీరామనవమి ప్రథమ పూజలో పాల్గొన్నానని, అది గిట్టని మనోహర్‌రెడ్డి తనపై దాడి చేయించారని అన్నారు. పెద్దలను, వేద పండితులను ఎంతగానో గౌరవిస్తానని అటువంటి తనపై పండితులతో దురుసుగా ప్రవర్తించాంటూ చెప్పడం బాధగా ఉందన్నారు. మనోహర్‌రెడ్డి ఇంటిపై నా వర్గీయులు రాళ్లతో దాడి చేశారని చెప్పడం అబద్ధమని, దాడికి పాల్పడిన వారిపై కేసు పెడితే, ఆలయ భూములు అమ్ముకునేందుకు చూస్తున్నారని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తాను ఎవరిని మోసం చేయలేదని, ఎక్కడా కబ్జాలకు పాల్పడలేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్య తీసుకోవాలి



మాట్లాడుతున్న బాధితురాలు సరిత

పటాన్‌చెరు టౌన్: ఇంటిపై రాళ్లతో దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేశారు. శనివారం రాఘవేంద్ర కాలనీ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు బాధితురాలు పట్లోళ్ల సరిత ఆధ్వర్యంలో మహిళలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ ప్రసాద్ రావుకు ఫిర్యాదు చేశారు. అంబేడ్కర్ చౌరస్తా వద్ద విలేకర్లతో మాట్లాడారు. కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ వర్గీయులు తమ ఇంటిపై రాళ్లతో దాడి చేయడంతో కిటికీల అద్దాలు పగిలాయని, పిల్లలు తీవ్ర భయాందోళనకు గురవగా, తన అత్త ఆస్పత్రి పాలయ్యారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఇంటి మహిళలకే ఈ పరిస్థితి ఉంటే, పటాన్‌చెరులో సామాన్య మహిళలకు రక్షణ ఉంటుందా అని ప్రశ్నించారు. పోలీసులు స్పందించి బాధ్యులపై చర్య తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాఘవేంద్ర కాలనీ మహిళలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో పోషకాహారం



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు

కంది(సంగారెడ్డి): చిరుధాన్యాలతో పోషకాహారం లభిస్తుందని జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, ఎంపీపీ సరళ పుల్లారెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో పోషణ పక్షోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండేందుకు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, ప్రతీ రోజు ఆహారంలో చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. జొన్నలు, రాగులు, సజ్జలు, కొర్రలు, పప్పుదినుసులు పెసర, మినుము, శనగ, కందులను ఆహారంలో తీసుకోవాలన్నారు. అన్ని సీజన్లలో లభించే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు తింటే పోషకాలు లభిస్తాయని పేర్కొన్నారు. బాలింతలు, గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రెండు కేంద్రాలకు బహుమతిగా రూ.8వేలను అందజేసి, అంగన్‌వాడీ టీచర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ లక్ష్మి, ఎంపీటీసీ నందకుమార్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విశ్వలత తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషను మరువొద్దు

సదాశివపేట(సంగారెడ్డి): ప్రతీ ఒక్కరు మాతృభాషను మరువొద్దని ఆర్ఎస్ఎస్ జిల్లా సంచాలక్ రామకృష్ణ అన్నారు. నగర సంకీర్తనలో భాగంగా శనివారం ఉదయం సాగర్ నగర్‌లోని కాళికా మందిరంలో పూజలు నిర్వహించి శ్రీరామ జయరామ జయజయరామ సంకీర్తనతో వాసవి కన్యకాపరమేశ్వరీ, ఎడ్లబజార్ బసవేశ్వరం ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. సంగమేశ్వర మందిరంలో హనుమాన్ చాలీసా పఠనం చేశారు. పవన్‌కుమార్ గౌడ్, కౌన్సిలర్ ఆకుల శివకుమార్, బీజేపీ నాయకులు కోవూరి సంగమేశ్వర్, మాణిక్‌రావు, శ్రీనివాస్, సత్యనారాయణ, రాచన్న, నాగన్న, విష్ణు, మనోజ్‌రెడ్డి, నర్సిరెడ్డి, గోనే శంకర్, రాచన్నస్వామి, సంగమేశ్వర్, మల్లికార్జున్, మోహన్‌రావు, సుబ్రమణ్యం, చిన్న, శివకుమార్, మల్లేశం, సుధాకర్, అశోక్‌చారి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

సంగారెడ్డి టౌన్: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రత్న ప్రసాద్ అన్నారు. డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా శనివారం రెండో రోజు అంగడిపేటలో కాశీ విశ్వేశ్వర ఆలయ ఆవరణంలో చెత్తా చెదారం తొలగించారు. ఉదయం సమయంలో యోగా నిర్వహించారు. విద్యార్థులు సేవ కార్యక్రమాలు అలవర్చుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీశ్వర్, సిద్ధులు సూచించారు. కార్యక్రమంలో లెక్చరర్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.